జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
మరియు మీ అభిమాన థియేటర్లలో

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

అంగన్‌వాడీలు దేశానికి ఆదర్శంగా నిలవాలి

● బతుకమ్మ ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు ● మంత్రి సీతక్క

సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

కరీంనగర్ అర్బన్, సెప్టెంబరు 30 : పూర్వ ప్రాథమిక విద్యను బోధిస్తూ విజయం సాధిస్తున్న తెలంగాణ అంగన్‌వాడీలు దేశంలోనే ఆదర్శంగా నిలవాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం కరీంనగర్‌లోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో సోమవారం ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధులశాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆమె మాట్లాడారు. మానకొండూరులో నిర్వహించిన పోషణ ఆరోగ్య జాతరకు చక్కటి ఆదరణ వచ్చిందని, రాష్ట్రంలోని అన్నిచోట్ల నిర్వహించాలని సూచించారు. కలెక్టర్లు, ఇతర అధికారులు వారంలో రెండు, మూడు రోజులు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలన్నారు. అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాలు ముందున్నాయని తెలిపారు. అంగన్‌వాడీల్లో అధునాతన సిలబస్ కూడిన విద్యతో పాటు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. వృద్ధుల ఆశ్రమాల్లో పనిచేస్తున్న వార్డెన్లు తల్లిలాగా వారిని ఆదరించాలని అన్నారు. పిల్లలు ఆదరించని తల్లిదండ్రులు స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. దివ్యాంగుల పిల్లల పట్ల ఆశ్రమ పాఠశాలల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో అమలు చేసిన అంగన్‌వాడీ కేంద్రాల పెయింటింగ్స్ నూతన ప్రాథమిక విద్యా విధానం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

● ఆదర్శ గ్రామాలుగా తెలంగాణ పల్లెలు

తెలంగాణలోని ప్రతి పల్లె ఆదర్శ గ్రామంగా నిలవాలని ఆ దిశగా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క అన్నారు. పంచాయతీ రాజ్ శాఖలో పెండింగ్ బిల్లుల అంశం ముఖ్యమంత్రి దృష్టిలో ఉందని, త్వరలో సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శి క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయించాలని ఆదేశించారు. చెక్ డ్యాం, మట్టి రోడ్లు, కాలువల నిర్మాణం లాంటివి ఉపాధిహామీ పనుల ద్వారా చేయాలన్నారు. రెండో తేదీ నాటికి స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం ముగుస్తున్నందున బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లు ప్రారంభించాలని తెలిపారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న వారం దరికీ అభినందన కార్యక్రమం అక్టోబర్ 4, 5 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మహిళా శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ, డైరెక్టర్ కాంతి వెస్లీ, గ్రామీణాభివృద్ధి కమిషనర్ అనిత రామచంద్రన్, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్, పెద్దపల్లి కలెక్టర్ కోయ హర్ష, సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కరీంనగర్ అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్ పాల్గొన్నారు

ఉత్సాహంగా జిల్లా రెజ్లింగ్ ఎంపిక పోటీలు

రెజ్లింగ్ పోటీలను ప్రారంభిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 30 : కరీంనగర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లాస్థాయి రెజ్లింగ్ ఎంపిక పోటీలు ఉత్సాహంగా సాగాయి. కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో బాలికల అండర్-14 అండర్-17, బాల బాలికల అండర్ -19 విభాగంలో ఉమ్మడి జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వంద మంది క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడాకారులు కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఉమ్మడి జిల్లా జట్టును ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 3 నుంచి 5 వరకు మహబూబ్‌నగర్ జిల్లా ధన్వాడలో జరిగే రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య రెజ్లింగ్ పోటీలో పాల్గొననున్నట్లు కరీంనగర్ జిల్లా కళాశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి మధు జాన్సన్ తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి బి.వేణుకుమార్, తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం, పెద్దపల్లి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.వంశీకృష్ణ, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎ.శంకరయ్య, చిరంజీవి ,పి.శిరీష,నిర్మల, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

దిగువకు విడుదల అవుతున్న శ్రీరాంసాగర్ నీరు

జగిత్యాల, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నుంచి దిగువ గోదావరిలోకి సోమవారం వరద నీరు విడుదల చేశారు. ప్రాజెక్టుకు చెందిన ఆరు వరద గేట్లను ఎత్తి గోదావరిలోకి 18,744 క్యూసెక్కుల నీటిని వదు లుతున్నారు. ఎస్సారెస్పీలోకి 38,604 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతర అవసరాలకు ప్రాజెక్టు నుంచి 38,604 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

డెంగ్యూతో బాలిక మృతి

● హుజూరాబాద్ పట్టణంలో విషాదం
● కుటుంబసభ్యుల రక్తనమూనాను సేకరించిన వైద్యసిబ్బంది

రిషిత (ఫైల్)

హుజూరాబాద్, సెప్టెంబరు 30 : హుజూరాబాద్ పట్టణంలోని విద్యానగర్‌లో ఓ బాలిక డెంగ్యూ వ్యాధితో సోమవారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని విద్యానగర్‌లోని రావుల వెంకటేశ్వర్లు-రజని దంపతుల కుమార్తె రావుల రిషిత (10) ఓ ప్రైవేట్ స్కూల్‌లో 4వతరగతి చదువుతుంది. ఆమెకు వారం రోజులుగా జ్వరం రావడంతో హుజూరాబాద్ ఆస్పత్రిలో చూపించారు. జ్వరం ఏమాత్రం తగ్గకపోవడంతో హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ వ్యాధిగా నిర్ధారణ కావడంతో, రిషిత ఆరోగ్యం అప్పటికే క్షీణించిపోయింది. దీంతో రిషితకు ప్లేట్‌లెట్స్ పూర్తిగా పడిపోవడంతో పరిస్థితి విషమించి మృతి చెందింది. అల్లారు ముద్దుగా పెంచుకున్న రిషిత మృతి చెందడంతో కుటుంబసభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. కాగా ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు, డాక్టర్ జరినా, మెడికల్ ఆఫీసర్ మధు, హెచ్ఎస్ పంజాల ప్రతాప్, వైద్య సిబ్బంది కలిసి హుటాహుటిన రిషిత ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో పాటు చుట్టూ పక్కల వారి రక్తనమూనాలను సేకరించారు.

విద్యుదాఘాతంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి తీవ్ర గాయాలు

● ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజు సరిచేస్తుండగా ప్రమాదం
● మెరుగైన వైద్యం కోసం వరంగల్‌కు తరలింపు

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 30 : మండలంలోని మీర్జంపేటలో విద్యుదాఘాతంతో విద్యుత్ శాఖ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి తోట రమేష్‌కు తీవ్ర గాయా లయ్యాయి. ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజు సరిచేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మండలంలోని మీర్జంపేటలో రైతుల ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజు పోయి మోటార్లు నడవని విషయం సంబంధిత విద్యుత్ ఉద్యోగికి రైతులు తెలియజేశారు. ఆ విద్యుత్ రెగ్యులర్ ఉద్యోగి కరెంటు డిపార్ట్‌మెంట్‌లో ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న తోట రమేష్‌కు తెలియజేశాడు. రమేష్ సోమవారం ట్రాన్స్‌ఫార్మర్‌కు వచ్చే విద్యుత్ ఎల్‌సీ తీసుకొని ఫ్యూజు వైరు సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై కింద పడ్డాడు. రమేష్ చాతిలో, మెడలో, తొడభాగం తీవ్రంగా కాలిపోయింది. రమేష్‌కు తలకు తీవ్ర గాయాలు కాగా ఆ ప్రాంతంలో ఉన్న రైతులు కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి ప్రథమ చికిత్స జరిపించి అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆయన కుటుంబ సభ్యులు వరంగల్‌కు తరలించారు. రమేష్ ప్రస్తుతం చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. మండలంలో రెగ్యులర్ ఉద్యోగులు పనిచేయకుండా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతోనే పని చేయిస్తున్నట్టు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చట్టాలపై అవగాహన సదస్సు

భగత్‌నగర్, సెప్టెంబరు 30 : ప్రపంచ బధిరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేష్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం, కంటి పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు, వైద్యులు, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తనుకు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

టెండర్‌దారులదే పైచేయి

టెండర్లు నిర్వహిస్తున్న అధికారులు

● తలనీలాల టెండర్ రూ.1.76కోట్లు

మల్యాల, సెప్టెంబరు 30: కొండగట్టు అంజనేయస్వామి దేవస్థానం పరిధిలో తలనీలాలు పోగు చేసుకునేందుకు గాను అధికారులు నిర్వహించిన వేలంలో టెండర్‌దారులదే పైచేయిగా నిలిచినట్లు అయింది. దీంతో తరచూ వాయిదా పడుతూ వస్తున్న టెండర్లలో కాస్తా పెంపుతో ఖరారు చేయనున్నారు. ఇప్పటికే మూడుసార్లు టెండర్లు నిర్వహించగా తగిన వేలం ధర రాకపోవడంతో వాయిదా వేసిన అధికారులు నాలుగోసారి సోమవారం హైదరాబాద్‌లోని దేవాదాయ కమిషనర్ కార్యలయంలో ఈ-టెండర్, సీల్డ్‌టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించారు. ఇందులో ఆరుగురు టెండర్‌దారులు పాల్గొన్నారు. మార్కెట్‌లో ధరలు లేవనే సాకుతో టెండర్ పెంచకుండా వస్తున్న టెండర్‌దారులు సోమవారం నిర్వహిం చిన వేలంలో ఏడాది కాలపరిమితికి గాను కేవీ ఎస్ ఎంటర్ ప్రైజెస్ రూ.1.76కోట్లు హెచ్చు పాట పలికింది. దీంతో ఖరారు చేయ డానికి గాను అనుమతికోసం కమిషనర్‌కు నివేదించినట్లు ఈవో రామకృష్ణారావు తెలిపారు. ఏడాది కాలపరిమితికి గాను గతంలో రూ.3 కోట్లకు పైగా పలుకగా ప్రస్తుతం రూ.1.76 హెచ్చు పాట వచ్చింది. ఈ కార్యక్రమంలో ఏఈవో అంజయ్య, పర్యవేక్షకులు చంద్రశేఖర్, సునీల్ ఆలయ సిబ్బంది ఉమా మహేశ్వర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా అయిలయ్య

శంకరపట్నం, సెప్టెంబరు 30: శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన చల్ల అయిలయ్య రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైనట్లు తెలి పారు. ఈ సందర్భంగా సోమవారం రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశం హైద్రాబాద్‌లోని ఘట్‌కేసర్‌లో రాష్ట్ర అధ్యక్షు డు గణపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కమిటీలు రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ జాయింట్ సెక్రటరీగా చల్ల అయిలయ్యను ఏకగ్రీవంగా ఎన్నకున్నట్లు తెలిపారు.

ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఆర్ఐ మోడెం సురేష్

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 30 : ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలను నిర్వహించినట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేణి లక్ష్మణ్ తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రం లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియంలో ఉమ్మడి జిల్లా స్థాయి మహిళలు, పురుషుల ఎంపిక పోటీలను నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు అక్టోబరు 9 నుంచి 11వరకు రంగారెడ్డిలో నిర్వహించనున్న 53వ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ ఎంపిక పోటీలను డీవైఎస్‌వో శ్రీనివాస్, ఆర్ఐ మోడెం సురేష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి నమిలికొండ ప్రభాకర్, కోచ్ మూల వెంకటేష్, దాసరి మల్లేశ్, పెద్దపల్లి సురేందర్, సిరిసిల్ల కృష్ణహరి, పీడీ, పీఈటీలు రాజు, తిరుమలేశ్, విజయ్, సూర్య, అమర్‌సాయి, శివాజీ పాల్గొన్నారు.

ధర్మపురి నృసింహుడి సన్నిధిలో

రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమిషనర్ పూజలు

ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమిషనర్ రమేష్‌కు స్వామి శేష వస్త్రం కప్పి సత్కరిస్తున్న ఆలయ ఈవో శ్రీనివాస్

ధర్మపురి, సెప్టెంబరు 30 : ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమిషనర్ చిదుర రమేష్ కుటుంబ సమేతంగా సోమవారం సందర్శించారు. వేదపండితులు, అర్చకులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అర్చకులు ఆయనను ఆశీర్వదించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ వారికి స్వామి శేషవస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం బహుకరించి సత్కరించారు. వారి వెంట ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి పట్టివేత

● 5కిలోల గంజాయి స్వాధీనం
● గోదావరిఖని ఏసీపీ మడక రమేష్ వెల్లడి

అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ రమేష్

కోల్‌సిటీ, సెప్టెంబరు 30 : హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు గజాయి తరలిస్తున్న గోదావరిఖనికి చెందిన తాండ్ర అవినాష్ (30)అనే వ్యక్తిని సోమవారం పట్టుకున్నట్టు ఏసీపీ మడక రమేష్ తెలిపారు. సోమవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన అరెస్టు వివరాలను వెల్లడించారు. తాండ్ర అవినాష్ ఈ ఏడాది ఏప్రిల్‌లో గోదావరిఖని అడ్డగుంటపల్లిలో జరిగిన గంజాయి అమ్మకాల కేసులో నిందితుడన్నారు. ఆ కేసులో బీరవేని అభిలాష్ అలియాస్ చంటి, అన్వర్, రాహుల్ నిందితులన్నారు. తాండ్ర అవినాష్ పోలీసులకు పట్టుబడకుండా పరారయ్యాడని, అప్పటినుంచి హైదరాబాద్‌లో ఫోన్‌నంబర్లు, అడ్రస్‌లు మార్చుతూ తప్పించుకు తిరుగుతున్నాడన్నారు. క్యాబ్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, గంజాయి వ్యసనానికి బానిసైన అవినాష్ ఒడిస్సాకు వెళ్లి గంజాయి తీసుకువచ్చి హైదరాబాద్‌లో అమ్మకాలు సాగించేవాడన్నారు. ఈనెల 22న గంజాయి విక్రయాల్లో పాత నేరస్థుడైన అన్వర్‌తో కలిసి ఒడిస్సాకు వెళ్లాడని, అక్కడ కిలో రూ.4500చొప్పున 5.5కిలోల గంజాయి కొనుగోలు చేశారన్నారు. కొన్నిరోజులు హైదరాబాద్‌లో విక్రయాలు జరిపారని, అక్కడ పోలీస్ నిఘా ఎక్కువగా ఉండడంతో మహారాష్ట్రలో విక్రయాలు సాగించేందుకు గోదావరిఖని గుండా బైక్‌పై వెళుతుండగా స్థానిక బస్టాండ్ వద్ద సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది పట్టుకున్నారన్నారు. అతని వద్ద నుంచి 5.2కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దందాలో భాగస్వాములుగా ఉన్న అన్వర్‌తో పాటు మరికొందరు పరా రీలో ఉన్నారని ఏసీపీ తెలిపారు. కాగా గోదావరిఖని గంజాయి రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం తోనే గంజాయిని అరికట్టవచ్చునన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై నిరంతర నిఘా పెడుతున్నామన్నారు. గంజాయి సేవించే వారి విషయంలో వారి తల్లిదండ్రులు గోప్యత పాటిస్తున్నారని, దీనివల్ల ఈ మహమ్మారి మరింత పెరుగుతుందన్నారు. గంజాయికి బానిసైన వారిని బాధితులుగానే చూస్తామని, వారిని ఆ కూపం నుంచి బయటకు తీసుకురా వాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇప్పటి వరకు 13 మంది గంజాయి సరఫరా చేసే వారిని పట్టుకున్నామని, టుటౌన్‌లో 10మందిపై షీట్లు తెరిచామన్నారు. గంజాయిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బంది తీట్ల శ్రీనివాస్, వెంకటేష్, రమేష్, హేమ సుందర్, హెడ్‌కాని స్టేబుల్ శ్రీనివాస్, భూమయ్యలకు ఏసీపీ రమేష్, సీఐ ఇంద్రసేనారెడ్డిలు రివార్డులు అందజేశారు.

క్రైం కార్నర్

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

ధర్మపురి, సెప్టెంబరు 30: ధర్మపురి మండలంలోని రాయపట్నం గోదావరి నదిలో గల్లంతైన యువకుడు రాగుల పవన్‌కుమార్ మృతదేహం సోమవారం లభించింది. కరీంనగర్‌లోని శ్రీనగర్‌కాలనీకి చెందిన పవన్‌కుమార్(19) తన మిత్రులతో కలిసి రాయపట్నం గోదావరి నదికి స్నానం కోసం వచ్చాడు. నది నీటిలో స్నానం చేస్తుండగా ఈత రాక నీటిలో కొట్టుకుపోయి గల్లంతు అయ్యాడు. జాలర్లు గాలింపు చర్యలు చేపట్టడంతో సాయంత్రం వేళలో పవన్‌కుమార్ మృతదేహం లభించింది. మృతుడి తండ్రి రాగుల రాజు ఫిర్యాదు మేరకు శవ పంచనామ నిర్వహించారు. పోస్టుమార్టం కోసం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి పంపించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగుల మహేష్ తెలిపారు.

విద్యార్థినికి విద్యుదాఘాతం

గంగాధర, సెప్టెంబరు 30 : మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థిని విద్యుగాఘాతానికి గురైన సంఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఆరో తరగతి విద్యార్థిని బాత్ రూంకు ఆదివారం వెళ్లగా విద్యుత్ లైటు కోసం ఏర్పాటు చేసిన వైర్లు ప్రమాదవశాత్తు తాకాయి. దీంతో విద్యుదాఘాతానికి గురైన విద్యార్థినిని వెంటనే పాఠశాల సిబ్బంది వైద్యం చేయించగా ఎలాంటి ప్రమాదం లేదని తెలిసింది. ఆదివారం ఉదయం 11 గంటలకు జరిగిన ఘటనను పాఠశాల సిబ్బంది సోమవారం మధ్యాహ్నం తల్లిదండ్రులకు తెలపడంతో వారు పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినా ఎందుకు చెప్పలేదని పాఠశాల సిబ్బందిపై విద్యార్థిని తల్లిదండ్రులు సోమవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల గోడలు అసంపూర్తిగా ఉండి ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు పట్టించుకుని విద్యార్థులకు రక్షణ కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

కోడి పందాల నిర్వాహకుల అరెస్టు

కోరుట్ల రూరల్, సెప్టెంబరు 30 : మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో కోడిపందాల స్థావరాలపై సోమవారం ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ దాడులు నిర్వహించారు. కోరుట్ల సీఐ సురేష్ బాబు ఆదేశాలతో గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రంలో కోడి పందాలు ఆడుతున్నట్లు అందిన పక్కా సమాచారం మేరకు ఎస్ఐ దాడులు నిర్వహించారు. కోడి పందాలు ఆడే వారితో పాటు నిర్వాహకులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. 5పందెకోళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు. వారి వద్ద రూ. 10,500 స్వాధీనం చేసుకుని 5 కోళ్లతో పాటు నగదును కోర్టులో డిపాజిట్ చేసినట్లు ఎస్ఐ వివరించారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

పాలకుర్తి, సెప్టెంబర్ 30 : మండలం పరిధిలోని బసంత్‌నగర్ స్టాఫ్ కాలనీలో ఓ వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. బసంత్‌నగర్ ఎస్ఐ ఆర్ స్వామి తెలిపిన వివరాలు ప్రకారం.. చిట్టిమల్ల చైతన్య(40) అనే గృహిణి కొంత కాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతోంది. ఆసుపత్రిలో చూపించుకున్నా తగ్గకపోవడంతో మనస్తాపం చెంది ఆదివారం రాత్రి గదిలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. మృతురాలి తల్లి మామిడాల సరోజన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టనున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలు భర్త కేశోరాం సిమెంటు కంపెనీలో జూనియర్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు.

కుక్కదాడిలో చిన్నారికి గాయాలు

గాయపడ్డ చిన్నారి

రుద్రంగి, సెప్టెంబరు 30 : రుద్రంగి మండలం దెడవాత్ తండాలో సోమవారం కుక్కల దాడిలో ఓ చిన్నారికి గాయాలయ్యాయి. మూడోతరగతి చదువు తున్న గుగులోత్ దివ్య అనే చిన్నారి ఉదయం ఇంటి వద్ద అన్నం తింటుండగా కుక్క దాడి చేసింది. దీంతో చేతులకు గాయాలయ్యాయి. చికిత్స కోసం చందుర్తి ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

బస్సు ఢీకొని వృద్ధుడికి గాయాలు

బోయినపల్లి, సెప్టెంబరు 30: బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లిలో సోమవారం సిరిసిల్ల నాన్‌స్టాప్ బస్సు ఢీకొన్న ఘటనలో వృద్ధుడికి గాయాలయ్యాయి. గ్రామస్థుల వివరాల ప్రకారం... వెంకట్రావుపల్లికి చెందిన రగటి ఎల్లయ్య అనే వృద్ధుడు రోడ్డు దాటుతుండగా బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎల్లయ్యకు గాయాలవగా స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 30: ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ శివారులోని కామారెడ్డి-సిరిసిల్ల ప్రధాన రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. మండలంలోని వెంకటాపూర్‌కు చెందిన పర్శరాములు తన ట్రాలీతో వెంకటాపూర్‌నుంచి సిరిసిల్ల వైపునకు వెళ్తున్నాడు. సిరిసిల్ల నుంచి ఎల్లారెడ్డిపేట వైపునకు ప్రయాణికులతో వస్తున్న యాదయ్య ఆటోను ఢీకొట్టాడు. ఈ క్రమంలో ట్రాలీ ఆటో అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకుపోయింది. వెనుక నుంచి సైకిల్‌పై వస్తున్న చందు, సంతోష్‌తోపాటు ట్రాలీ ఆటోలో ఉన్న పర్శరాములు, బాలయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 30 : కరీంనగర్‌లోని మంచిర్యాల చౌరస్తా ప్రాంతంలో ఒక బార్ వెనుక వైపు గేట్ వద్ద 35-40 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తుతెలియని వ్యక్తి మృతిచెంది ఉన్నాడని మూడో టౌన్ సీఐ జాన్‌రెడ్డి తెలిపారు. కొద్ది రోజుల నుంచి మృతుడు స్థానికంగా భిక్షాటన చేస్తుండే వాడని తెలిపారు. మెరూన్ కలర్ షర్ట్, నలుపు రంగు నైట్ ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతుడిని గుర్తించినవారు వెంటనే మూడో టౌన్ పోలీసులు లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందించాలని సీఐ కోరారు. మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చ్యురీ గదిలో భద్రపరిచినట్లు తెలిపారు.

విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబరాలు

ప్రగతి ఉన్నత పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబరు 30: పట్టణంలోని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ వేడుకకు జిల్లా పరిషత్ మాజీ ఛైర్‌పర్సన్ దావ వసంత సురేష్, బల్దియా ఛైర్‌పర్సన్ అడువాల జ్యోతి హాజరై, విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. కళాశాల ప్రిన్సి పాల్ కల్వకోట రామకృష్ణ సైతం బతుకమ్మ ఆడి ఉత్సాహం నింపారు. కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

● జిల్లా కేంద్రంలోని స్థానిక స్లేట్ హై స్కూల్‌లో సోమవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. దుర్గశరన్నవరాత్రులను పురస్కరించు కొని విద్యార్థినులచే నవరాత్రులకు చెందిన తొమ్మిది రూపాల్లో దుర్గా మాతల వేషధారణలు ఆహుతులను అలరించాయి. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న పోషకులు, విద్యార్థులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. కరస్పాండెంట్ జగన్మోహన్‌రెడ్డి, డైరెక్టర్‌లు తిరుపతిరెడ్డి, రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు.

● పట్టణంలోని స్థానిక బైపాస్‌రోడ్‌లో గల తపోవన్ పాఠశాలలో సోమవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనుమల్ల శ్వేత, కరస్పాండెంట్ అనుమల్ల శ్యామ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

● పట్టణంలోని స్థానిక సూర్య గ్లోబల్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ శ్రీధర్‌రావు, రమాదేవి, రజితరావు, హరిచరణ్ రావుతో ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్యాల: మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాల, మల్యాల క్రాస్ రోడ్డువద్ద గల లాస్య స్కూల్‌లో సోమవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ మానస, ప్రశాంత్ లాస్య స్కూల్ హెచ్‌ఎం సుస్మ, కరస్పాండెంట్ రాజు పాల్గొన్నారు

ధర్మపురి: ధర్మపురి పట్టణంలోని బోయవాడ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బొడ్డెమ్మ వేడుకలు సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. రాత్రి వేళలో బొడ్డెమ్మను గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.

కోరుట్ల : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రిన్సిపల్ సాందీప్ ఆధ్వర్యంలో ముందస్తు బతకమ్మ వేడుకలను నిర్వహించారు. అందంగా తయారు చేసి బతకమ్మకు ప్రథమ, ద్వితీయ బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజుకుమార్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ సుభప్రదాదేవిలతో పాటు అధ్యాపక బృందం లతో పాటు పలువురు పాల్గొన్నారు.

రాయికల్: రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో సోమవారం ముందస్తు బతుకమ్మ, దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇక్కడ కరస్పాండెంట్ జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని ఆలూరు ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం సతీష్, సాయికృష్ణ, శృతి, కవిత, గౌతమి, స్రవంతి, సునీత పాల్గొన్నారు.

కథలాపూర్: మండల కేంద్రంలోని మన స్కూల్‌లో సోమవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణలో బతుకమ్మ పండగ ప్రాశస్త్యం గురించి ఆటా, పాటలతో విద్యార్థులు అలరించారు. బొడ్డమ్మ.. బొడ్డమ్మ ఉయ్యాలో.. అంటూ ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మిట్టపల్లి కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య గ్లోబల్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

మల్యాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

కోరుట్లలో బతుకమ్మలతో డిగ్రీ విద్యార్థులు

కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

సభ్యత్వ నమోదు చేస్తున్న టీపీయూఎస్

ధర్మపురి, సెప్టెంబరు 30: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్‌పెల్లి ప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని నేరెళ్ల, తుమ్మెనాల, తిమ్మాపూర్, రాయపట్నం గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో టీపీయూఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్, జిల్లా కార్యదర్శి రమేష్, మండల అధ్యక్షుడు కాశెట్టి శ్రీనివాస్‌ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌కు లేఖ

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబరు 30: జగిత్యాల నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారులు, చెరువు మత్తడులు, చెరువు కట్టల మరమ్మతుల నిమిత్తం అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ జిల్లా కలెక్టర్‌కు సోమవారం లేఖ రాశారు. ఇటీవల రోడ్లు భవనాలశాఖ, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన నష్ట అంచనాపై అధికారుల నుంచి నివేదికల మేరకు రూ. కోటి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

●పద్మనాయక వెలమ సంక్షేమ మండలి ముఖ్య నాయకులు జగన్‌రావు ఉదయం గుండెపోటుతో మరణించగా, హైదరాబాద్‌లోని మృతుడి స్వగృహంలో భౌతికకాయానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అనంతరం నివాళులు అర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు, సురేందర్‌రావు, నర్సింగారావు తదితరులున్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబరు 30: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ర్యాలీగా వెళ్లి కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయ అధికారి హన్మంతరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మౌలానా, హన్మంతు, రాములు తదితరులున్నారు.

ధర్మపురి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ధర్మపురి, సెప్టెంబరు 30: ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ సంగి సత్యమ్మ అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె 9 అంశాలు గురించి సభ్యులతో కలిసి చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించారు. ఈ సమా వేశం లో సానిటేషన్ కోసం సున్నపు బస్తాలు, స్వచ్ఛ ఆటో టైర్లు కొనుగోలు, పైప లైన్ రిపేర్, గేటు వాల్స్ రిపేర్ గురించి చర్చించారు. సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లు, కొనుగోలు తదితర అంశాల గురించి చర్చించారు. ఆదాయ వ్యయాలు వివరాలు, ఇతర బిల్లుల చెల్లింపు చేయుట మొత్తం 9 అంశాలకు గాను 9 అంశాల గురించి చర్చించి తీర్మానించి ఆమోదించారు. మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ఇందారపు రామయ్య, ఇన్‌చార్జి కమిషనర్ బాలె గంగాధర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకుల వాగ్వాదం

బస్టాండ్ నిర్మాణాన్ని అడ్డుకున్న బీఆర్‌ఎస్ నాయకులు

మెట్‌పల్లి టౌన్, సెప్టెంబరు 30: పట్టణంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకుల మధ్య సోమవారం వాగ్వాదం చోటు చేసుకుంది. బస్టాండ్ నిర్మాణం ఆపాలంటూ బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులతో వాగ్వాదానికి దిగారు. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద కొంత కాలంగా బస్టాండ్ షెడ్డు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకుపోగ స్పందించిన నర్సింగరావు మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు జ్ఞాపకర్థం బస్టాండ్ షెడ్డు నిర్మించాలని అదేశించారు. దాత సహకారంతో సోమవారం కాంగ్రెస్ నాయకులు పాత బస్టాండ్‌లో వెల్లుల్ల వైపు షెడ్డు నిర్మాణ పనులు చేపట్టగా పట్టణ బీఆర్‌ఎస్ నాయకులు అడ్డుకున్నారు. ఖాదీ బోర్డు స్థలంలో షెడ్డు ఎలా నిర్మిస్తారని ఖాదీ బోర్డు ఛైర్మన్ వచ్చే వరకు ఆపాలన్నారు. పోలీసులు అక్కడకు చేరుకుని ఇరువురిని సముదాయించి పంపించారు. మళ్లీ రాత్రి కాంగ్రెస్ నాయకులు షెడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. దీంతో బీఆర్‌ఎస్ నాయకులు అక్కడకు చేరుకున్నారు. ఛైర్మన్ వచ్చే వరకు పనులు ఆపాలని డిమాండ్ చేశారు.

పోషకాహార లోపం లేని సమాజమే లక్ష్యం

సారంగాపూర్, సెప్టెంబరు, 30: పోషకహార లోపం లేని సమాజం నిర్మించడమే లక్ష్యం అని తహసీల్దార్ జమీర్ అన్నారు. సోమవారం మండలంలోని రేచపల్లి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషణ మాసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ బాస్కర్‌రావు, సూపర్‌వైజర్ శైలజ, డాక్టరు ప్రభుకిరణ్, పాల్గొన్నారు.

కులగణన చేయకపోతే కేంద్రంపై దండెత్తుతాం

రాష్ట్రంలో సాధించాం ఇక దేశ వ్యాప్తంగా బీసీల పోరుబాట

రాజ్యాధికారం సాధించేవరకు పోరాటం చేస్తాం

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

మెట్‌పల్లి టౌన్, సెప్టెంబరు 30: రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టాలని గత ఆరు నెలలుగా పోరాటం చేస్తే ప్రభుత్వం దిగి వచ్చి కులగణన చేసిన తర్వాతనే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించిందని, ఇదే తరహాలో కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కులగణన చేసే వరకు బీసీలంతా కేంద్రంపై దండెత్తాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని వాసవి గార్డెన్‌లో కులగణనపై బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వేంకటేశ్వర్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాజాల శ్రీనివాస్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ బీసీలు అందరం ఏకమై హక్కుల కోసం పోరాడాలన్నారు. మూడు శాతం ఉన్న వారు మనపై అధిపత్యం చెలయి స్తుంటే 60 శాతం ఉన్న మనం వారికి గులాంగిరి చేయడం మానుకోవాలన్నారు. ఇంత జనాభా ఉన్న బీసీలు కేవలం 19 మంది ఎమ్మెల్యేలే ఉండటం ఎంత వరకు న్యాయం అన్నారు. 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేసే వరకు మన పోరాటం సాగాలన్నారు. జనాభా ప్రకారం దామాషా పద్ధతిలో రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వేంకటేశ్వర్, రాష్ట్ర నాయకులు రంగు సంపత్, రాచమల్లు రాజు, శంకర్, బీసీ సంఘల నాయకులు పాల్గొన్నారు.

డీఎస్సీలో మల్లాపూర్ మండల వాసుల ప్రతిభ

నాగరాజు

మల్లాపూర్, సెప్టెంబరు, 30 : రాష్ట్ర పభుత్వం నిర్వహించిన డీఎస్సీ 2024 ఫలితాల్లో మల్లాపూర్ మండలంలోని ఉద్యోగులు ప్రతిభ చాటారు. మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన గుగ్గిళ్ల నాగరాజు కు ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీలో జిల్లా ఫస్ట్ ర్యాంక్, అదే గ్రామానికి చెందిన గణ పతి నరేంద్రరాజు రెండో ర్యాంకు సాధించాడు. మండలం లోని నడికుడ గ్రామానికి చెందిన అక్కచెల్లలు కొరిపెల్లి నివేదిత నాలగువ ర్యాంకు, కొరిపెల్లి ప్రజ్ఞా 77వ ర్యాంకులు సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలకు అర్హతను ఒకే సారి సాధించారు. దీనిలో గ్రామానికి చెందిన కొరిపెల్లి నర్సారెడ్డి, కొరిపెల్లి రవీందర్‌రెడ్డి అన్న దమ్ముల కూతుర్లు అయిన నివేదిత, ప్రజ్ఞాలు ఇద్దరు ఓకేసారి ఉపాధ్యాయులు ఉద్యోగాలు సాధించడంతో ఆ కుటుంబంలో ఆనందం వ్యక్తం చేశారు.

మార్కెట్ కమిటీ ఛైర్మన్‌కు సన్మానం

ఛైర్మన్ అంజిరెడ్డిని సన్మానిస్తున్న ఐకేపీ డీఆర్‌ఏ సిబ్బంది

కోరుట్ల రూరల్, సెప్టెంబరు 30 : మార్కెట్ కమిటీ ఛైర్మన్ పన్నాల అంజిరెడ్డిని సోమవారం ఐకేపీ, డీఆర్‌ఏ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి అభినందించారు. పట్టణంలోని మార్కెట్ కార్యలయంలోని ఛైర్మన్ చాంబర్‌లో అంజిరెడ్డిని ఐకేపీ ఏపీఎం శంకర్, సీసీలు సురేందర్, శాంత, లావణ్య, సంతోష్ కలిసి పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంజిరెడ్డి మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలు సజావుగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పడి నుంచే సామగ్రి అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మార్కెట్ కమిటీ సిబ్బంది పాలొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సమావేశం

రాయికల్ సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

రాయికల్, సెప్టెంబరు 30: రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘం సమావేశం సోమవారం రాయికల్ సంఘ ఆవరణలో ఛైర్మన్ ఏనుగు మ ల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘం 2023-24 సంవత్సర ఆడి ట్ నివేదిక, ఏప్రిల్ 1, 2024 నుంచి 31 ఆగస్టు 2024 వరకు జమ, ఖర్చుల వివ రాలు సమర్పించారు. 2023-24 సంవత్సరానికిగాను సంఘం నికర లాభం 1,53,15,291.14 సాధించినట్లు పేర్కొన్నారు. సహకార సంఘం సభ్యుల వాటాద నంపై 10 శాతం డివిడెండ్ చెల్లించేందుకు సంఘ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. అలాగే ఎస్‌ఏవో, ఎల్‌టీ అప్పులు ఉన్న రైతులు సహజ మరణం పొందితే వారికి దహన సంస్కారాల నిమిత్తం 9 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.9 వేలు చెల్లించాలని ఆమోదించారు. రైతులకు రుణమాఫీ వచ్చినవారికి కొత్తగా రూ.6 కోట్ల 20 లక్షలు, రూ.63 లక్షల దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేశామని తెలిపారు. ఈ సీజన్‌లో సంఘం ఆధ్వర్యంలో సీఎస్‌సీ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. సంఘ సభ్యురాలు మూటపెల్లికి చెందిన ఏనుగు సరోజన చనిపోగా అతని భర్తకురూ.10 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ మార్కండేయ, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ బేతి మోహన్‌రెడ్డి, డైరెక్టర్‌లు కుర్మ రాము, కైరం రమణ, కొల్ల నారాయణ, పా లడుగు నరసింహా రెడ్డి, గుండ నరేష్, బేతి లక్ష్మి, మండల వసంత, బోడ భూమ రాజం, సీఈవో ఎలిగేటి రవి కుమార్, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

●మండలంలోని అల్లీపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రుణమాఫీలో భాగంగా 167 మందికి రూ.కోటి 42 లక్షల 60 వేల 218లు మాఫీ కాగా, 142 మందికిగాను రూ.కోటి 54 లక్షల 85 వేల పంట రుణాలు అందించామన్నారు. కొత్తగా 23 మంది రైతులకుగాను రూ.22 లక్షల 30 వేల పంట రుణాలు అందించినట్లు అధ్యక్షుడు రాజలింగం తెలిపారు. కర్షక మిత్ర పథకం ద్వారా రైతులకు రూ.కోటి దీర్ఘకాలిక రుణాలు అందించామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మహా దేవయ్య, పాలక వర్గ సభ్యులు రాంరెడ్డి, రాజరెడ్డి, గంగాధర్, చంద్రకళ, గంగు, బక్కయ్య, సంఘ కార్యదర్శి ఉపేందర్, సిబ్బంది సురేష్, గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ కుమార్‌కు పరామర్శ

కోరుట్ల, సెప్టెంబరు 30 : రాష్ట్ర బారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని సోమవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావులు కలిసారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి రెండు రోజుల క్రితం మృతి చెందగా సంతాపం ప్రకటించి నివాళ్లను అర్పించారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఏలాల జలపతిరెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

●మంత్రి ఉత్తమ్‌కుమార్ తండ్రి పురుషోత్తం రెడ్డి మృతి చెందగా సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ హైదరాబాద్‌లోని ఉత్తమ్ నివాసంలో కలిసి పరామ ర్శించారు.

ఉత్తమ్‌కుమార్‌ను పరామర్శిస్తున్న జువ్వాడి నర్సింగారావు, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

మహిళల సంక్షేమానికి పెద్దపీట

గొల్లపల్లి, సెప్టెంబరు 30: మహిళల సంక్షేమానికి వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం గొల్లపల్లి ఎంపీపీ కార్యాలయంలో షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ భీమ సంతోష్, వైస్ ఛైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల, పట్టణ శాఖల అధ్యక్షులు నిశాంత్‌రెడ్డి, మహేష్, తహసీల్దార్ వరంధన్, డీటీ తిరుపతి, పాల్గొన్నారు.

రక్తహీనత నివారణకే పోషణమాసం

జగిత్యాలరూరల్, సెప్టెంబరు 30 : రక్తహీనతను నివారించడానికే రాష్ట్ర ప్రభుత్వం పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని సీడీపీవో మమత అన్నారు. జగిత్యాలరూరల్ మండలంలోని పొలాస సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాజశ్రీ ఆధ్వర్యంలో ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో చిన్నారుల తల్లితల్లులు పాల్గొన్నారు.

వెటర్నరీ సర్వీస్ వైస్ ప్రెసిడెంట్‌గా రాజేందర్‌రెడ్డి

ధర్మపురి, సెప్టెంబరు 30: రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ బద్దం రాజేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ధర్మపురి మండల వెటర్నరీ డాక్టర్ రాజేందర్‌రెడ్డి హైదరాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రెసిడెంట్‌గా గెలుపొందిన డాక్టర్ మన్యం రమేష్ ప్యానెల్ నుంచి వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. రాజేందర్‌రెడ్డిని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభినందించారు.

కరాటే పోటీల్లో ప్రతిభ

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబరు, 30 : మండలంలోని బండలింగాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సోమవారం పతకాలు సాధించారు. ఈనెల 29న నిర్మల్ జిల్లా కేంద్రంలో చుక్క ధర్మరాజు మెమోరియల్ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ 2024 పోటీలను స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆర్గనైజర్ తేజెందర్‌సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన జేకేఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా నుంచి 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో బండలింగాపూర్‌కు చెందిన 19 విద్యార్థులు పాల్గొని కటాస్ విభాగంలో మొదటి స్థానంలో 7కి బంగారు, ద్వితీయ స్థానంలో 6కి వెండి, తృతీయ స్థానంలో 6కి కాంస్య పతకాలను సాధించారు. రాష్ట్ర ప్రధాన కరాటే శిక్షులు రాపోలు సుదర్శన్ చేతులు మీదుగా ప్రశంసాపత్రాలు, పతకాలను అందుకున్నారు.

కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు

కొడిమ్యాల, సెప్టెంబరు 30 : ధాన్యం కొనుగో లు కేంద్రాలలో రైతులకు అన్ని రకాల సౌకర్యాలను కలిపిస్తామని సింగిల్ విండో ఛైర్మన్ బండ రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పూడూర్ సింగిల్ విండో సమావేశం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఛైర్మను రైతులను ఉద్దేశంచి మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధి తోడ్పాటును అందించాలన్నారు. అంతక ముందు సంఘం లావాదేవీలను సీఈవో రాజేందర్‌రెడ్డి చదివి వినిపించారు. ఉపాధ్యక్షు డు రమేష్, సంఘం డైరెక్టర్లు, సీఈవో రాజేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామస్వామి పాల్గొన్నారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా లక్ష్మన్‌గౌడ్

కొడిమ్యాల, సెప్టెంబరు 30 : కొడిమ్యాల పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడిగా సోమవారం నేరెళ్ల లక్ష్మన్ గౌడ్‌ను సంఘ సభ్యులు డ్రా పద్ధతిన ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా నేరెళ్ల హన్మండ్లగౌడ్, కార్యదర్శిగా పురుషోత్తం శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారిగా కాసార పు శేఖర్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా పురుషోత్తం మల్లయ్య గౌడ్, సంపూనూరి లక్ష్మీనారాయణగౌడ్, పురుషోత్తం పర్షరాంగౌడ్, కాసారపు శంకర్‌గౌడ్, గర్వందుల రాజమౌళిగౌడ్‌లను ఎన్నుకున్నారు.

సంక్షిప్త సమాచారం

●కథలాపూర్: మండలంలోని తక్కళ్ళపల్లి, సిరికొండ గ్రామాల మధ్య ఉన్న పెదవాగులో ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించిన నేపథ్యంలో సోమవారం అధికారులు స్థల పరిశీలన చేశారు. రేయింబవళ్లు కొందరు ఇసుకను తవ్వేస్తున్నట్లు జిల్లా అధికారులకు ఫిర్యాదులు వెళ్లడంతో రీచ్‌లను ఏర్పాటు చేయడానికి నిర్ణయించామని తహసీల్దార్ వినోద్, ఆర్‌ఐ నగేశ్ తెలిపారు.

●మెట్‌పల్లి రూరల్ : ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, పౌరహక్కులు వాటి విధివిధానా ల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని రెవె న్యూ ఇన్‌స్పెక్టర్ ఉమేష్ సూచించారు. సోమవారం మండలంలోని వెల్లుల్ల గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులకు అధికారులు పౌరహక్కులపై అవగాహన సదస్సు కల్పించారు.

●కొడిమ్యాల: గ్రామ పంచాయతీ సిబ్బందికి పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారికి, డీపీవో కార్యాలయంలో వినతి పత్రం అందించినట్లు సీఐటీయు గ్రామ పంచాయతీ సిబ్బంది జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్, జిల్లా నాయకులు పుప్పాల శ్రీకాంత్, మల్లేశం, రమేష్ తెలిపారు.

●మెట్‌పల్లి టౌన్: రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా అంతర్జాతీయ అవార్డు పొందిన సామాజిక కార్యకర్త గద్దె నరహరిని మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం పట్టణంలోని లిమ్రా గార్డెన్‌లో అవార్డు పొందిన నరహరికి మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు.

●పెగడపల్లి : మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన గనబోయిన బాబు కుటుంబానికి మండలానికి చెందిన యువకులు ఉదయం ఫౌండేషన్ పేరుతో సోమవారం నిత్యావసర సరుకులు అందజేశారు. 25 కిలోల బియ్యంతో పాటు 15 రకాల నిత్యావసర సరుకులు, వెయ్యి రూపాయలు నగదు అందజేశారు. బాలరాజు, నరసయ్య, రవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

●రాయికల్: రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో సోమవారం గ్రీన్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు హరిత దుస్తులు ధరించి పాఠశాలకు వచ్చారు. హరిత రంగులో గల పండ్లు, ఫలాలు, కూరగాయలు, ఆకు కూరలు తీసుకు వచ్చి వాటి ప్రాధాన్యతను వివరించారు. పర్యావరణం పై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేప ట్టినట్లు ప్రిన్సిపాల్ బాలె శేఖర్ పేర్కొన్నారు.

కోరుట్ల : పట్టణంలోని మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కమీషనర్ తిరుపతి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది వైద్య పరీక్షలను నిర్వహించారు. సోమవారం సఫాయి మిత్ర సురక్ష సివిర్ కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలను నిర్వహించి ఆరోగ్యంలో తీసుకునే జాగ్రత్తలను వివరించారు. కార్మికులకు ప్రభుత్వం అందించే స్కీంలైన పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ గురించి మున్సిపల్ అధికారులు వివరించారు.